RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక


ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 129 సోమవారం మార్చి 3 2025, పేజీలు - 4 వేల:2/-
https://epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# చల్ల శ్రీలతరెడ్డి



-భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి సోదరుడు హర్షిత్ రెడ్డి గాయత్రి ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డా నాగం వర్షిత్ రెడ్డి సోదరుడు హర్షిత్ రెడ్డి గాయత్రి ల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాలకీడు మండల అధ్యక్షులు నరి నాయక్, మజీ అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, మహిళా నాయకురాలు శోభ, స్రవంతి బిజెపి నాయకులు రామినేని కృష్ణయ్య, తాళ్ల నరేందర్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, చిత్తలూరి సోమయ్య, జనిగల శ్రీనివాస్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలో
# చల్ల శ్రీలత రెడ్డి



-ఘనంగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలు
-సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి శాలువాతో సన్మానం చేశారు

మనప్రజాప్రతినిధి//సర్యపేటజిల్లా:భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ జన్మదిన వేడుకలలో పాల్గొని, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సూర్యాపేట జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర నాయకులు కడియం రామ చంద్రయ్య, మన్మధరెడ్డి, పాలకీడు మండల అధ్యక్షులు నరి నాయక్, గరిడేపల్లి మాజీ అధ్యక్షులు నర్సింగ్ అంజయ్య, మహిళా నాయకురాలు శోభ, బిజెపి నాయకులు రామినేని కృష్ణయ్య, తాళ్ల నరేందర్ రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, చిత్తలూరి సోమయ్య, జనిగల శ్రీనివాస్, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు



## చిట్టీల పేరుతో
# ఘరానా మోసం

-మోసపోయాం
న్యాయం చేయండి
-పోలీసులను ఆశ్రయించిన బాధితులు.

మనప్రజాప్రతినిధి//రేణిగుంట:రేణిగుంట చీటీల పేరుతో మోసపోయాం న్యాయం చేయాలని రేణిగుంట అర్బన్ పోలీసులను బాధితులు ఆశ్రయించి శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితులు వెంకటేష్, జానకి రామయ్య, విజయలక్ష్మి రవి శ్రావణి, కీర్తన, విజయమ్మ, ప్రవల్లిక మాట్లాడుతూ రేణిగుంట పట్టణంలోని పాంచాలి నగర్ కు చెందిన మునిరాజమ్మ చీటీలు వ్యాపారం చేసేదని ఐదేళ్ల క్రితం తాము ఆమె వద్ద రూ 2 కోట్లు కు చీటీలు వేసామని తమ వద్ద కంతులు వారీగా చీటీలకు డబ్బులు వసూలు చేసి చీటీలు పూర్తి ఐదేళ్లు అవుతున్న వాయిదాలు వేస్తూ వస్తుందని ఈ విషయంపై ఆమెని ఇంటి వద్ద బాధితులు నిలదీయడంతో ఏకంగా నన్ను బెదిరిస్తున్నారు అంటూ లాయర్ నోటీసులు బాధితులకు పంపియడంతో కంగుతిన్న బాధితులు రేణిగుంట అర్బన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు..

